సాక్షి చిత్తూరు

మంగళవారం, 30, మే, 2023



అశ్వవాహనంపై ఇంద్రవరదుడు

యాదమరిలో ఇంద్రవరదుని బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం అశ్వ వాహన సేవ నిర్వహించారు. - 8లో



గాలివానకు రూ.25లక్షల నష్టం

చిత్తూరు డివిజన్‌లో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. - 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
చిత్తూరు	39	26
తిరుపతి	39	27
తిరుమల	34	23
గూడూరు	39	29
నగరి	40	28

న్యూస్‌రీల్

టీబీ బాధితులకు మెరుగైన వైద్యం



మాట్లాడుతున్న జిల్లా క్షయ నివారణ అధికారి రవిరాజు

చిత్తూరు రూరల్: టీబీ బాధితులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా క్షయ నివారణ అధికారి రవిరాజు ఆదేశించారు. సోమవారం చిత్తూరు నగరంలోని జిల్లా క్షయ నివారణశాఖ కార్యాలయంలో టీబీ యూనిట్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గత మూడునెలల్లో 8,522 పరీక్షలు చేస్తే 537 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వెల్లడించారు. అనుమానితులకు వెంటనే పరీక్షలు చేసి చికిత్స అందించాలని సూచించారు. గ్రామీణస్థాయిలో టీబీ వ్యాప్తి, నివారణపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయి షర్మిల, సిబ్బంది సంతోష్ పాల్గొన్నారు..

చిత్తూరులో 3 డెంగీ కేసులు

చిత్తూరు అర్బన్: నగరంలోని 24, 25 వార్డుల్లో మంగళవారం మూడు డెంగీ కేసులు నమోదయ్యాయి. వైద్య సిబ్బంది ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు.

మంత్రి జోగి రమేష్ పర్యటన నేడు

వడమాలపేట : మండలంలోని కాయం పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి జోగి రమేష్ మంగళవారం పరిశీలించనున్నారు. సోమవారం ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు మంత్రి ఆర్‌కే రోజాతో కలిసి మంత్రి జోగి రమేష్ పర్యటించనున్నట్లు వెల్లడించారు.

ముందస్తు సాగుపై అవగాహన



మొలకెత్తిన విత్తనాలను పరిశీలిస్తున్న లక్ష్మీప్రసన్న

యాదమరి: మండలంలోని మాధవరం ఆర్‌బీకే వద్ద సోమవారం ఖరీఫ్‌లో ముందస్తు సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయవనరులశాఖ అధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ రైతులు ముందుగా నాణ్యమైన విత్తనాలు సేకరించుకోవాలన్నారు. మొలకెత్తే విధానంలో తనిఖీ చేసుకుని విత్తుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని, వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు సాగు చేసుకోవాలని కోరారు. అనంతరం వేరుశనగ సాగులో యాజమాన్య పద్ధతులను వివరించారు.

వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు 10 ఎకరాలు

చిత్తూరు అర్బన్: నగరంలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు 10 ఎకరాలను కేటాయిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కమిషనర్ అరుణ ప్రతిపాదనల మేరకు మురకంబట్టు వద్ద స్థలం కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

నవశకానికి నాలుగేళ్లు



గ్రామ స్వరాజ్యానికి నాలుగేళ్లు.. అవినీతికి తావులేని పారదర్శక పాలనకు నాలుగేళ్లు.. అర్హతే ప్రామాణికంగా అందరికీ అందుతున్న సంక్షేమ ఫలాలకు నాలుగేళ్లు.. అక్కచెల్లెమ్మ ఆర్థిక స్వావలంబనకు నాలుగేళ్లు.. అవ్వాతాతల ఆత్మగౌరవానికి నాలుగేళ్లు.. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాలుగేళ్లు.. అన్నదాత మోముపై చిరునవ్వుకు నాలుగేళ్లు.. నవరత్న పథకాలతో నవశకానికి నాంది పలికి నాలుగేళ్లు.. రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టి నాలుగేళ్లు.. పెత్తందార్లపై గెలిచి అధికారంలోకి వచ్చిన పేదల ప్రభుత్వానికి నాలుగేళ్లు.. ప్రజాసేవే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి మంగళవారంతో నాలుగేళ్లు.. అద్భుత సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

- విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు
- కరువు మాట లేదు.. కరువు మండలాలు లేవు
- సీఎం వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనలో పార్టీలకతీతంగా పాలన

సాక్షి, తిరుపతి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తోంది. నాలుగేళ్లలో ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎటు చూసినా అభివృద్ధి పరవళ్లే కనిపిస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నాడు కరువు.. నేడు పచ్చదనం

చంద్రబాబు హయాంలో కరువు విలయతాండవం చేసేది. వర్షాలు లేక పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. బోర్ల కింద సాగు చేసేవారు విత్తనాలు, ఎరువుల కోసం మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఎన్నో కష్టాలకోర్చి పంట సాగు చేసినా.. గిట్టుబాటు ధరలు ఉండేవి కావు. ఆశించిన ఫలితం చేతికందక.. చేసిన అప్పులు తీరక.. రైతులు ఉరితాళ్లను ఎంచుకోవాల్సి వచ్చేది. కానీ 2019 తర్వాత సర్వం మారిపోయింది. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కరువు మాటే వినిపించకుండా పోయింది. నాలుగేళ్ల సమృద్ధిగా వర్షాలు పడుతుండడం.. ఉన్న ఊర్లోనే ఆర్‌బీకేల ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందుబాటులోకి తీసుకురావడం రైతులకు ఆనందాన్నిచ్చింది. సాగుకి సాయంగా నిధులను ముందస్తుగా రైతు భరోసా పథకం ద్వారా అందజేయడం, ఉచిత బోర్లు, ఉచిత విద్యుత్ పథకాలతో రైతుకు వెన్నుదన్నుగా నిలవడం సంతోషాన్నిస్తోంది.



తిరుపతిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ

నవరత్నాలతో వెలుగులు



ప్రభుత్వం నవరత్నాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించింది. సొంతిల్లులేని వారందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీల పేరుతో ఊర్లు నిర్మిస్తోంది. వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి.. పింఛన్ అందిస్తోంది. అన్ని సేవ లను అందుబాటులోకి తీసుకొచ్చింది.

పారిశ్రామిక..పరవళ్లు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. తిరుపతి, కడప ఈఎంసీ క్లస్టర్లో రూ.10వేల కోట్లకుపైగా పెట్టుబడులతో వివిధ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చర్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 29వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పించారు.

రయ్.. రయ్ అంటున్న రహదారులు



ప్రభుత్వం రహదారులకు ప్రాధాన్యమిచ్చింది. పూతలపట్టు-నాయుడుపేట, రేణిగుంట-కడప , చిత్తూరు- తచ్చూరు, చెన్నై- బెంగళూరు జాతీయ రహదారుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

మోసగాళ్లకే మోసగాడు



బైక్ ర్యాలీలో తిరుపతి ఎమ్మెల్యే భూమన

తిరుపతి తుడా : 'మోసగాళ్లకే మోసగాడు.. కేటుగాడు.. నయవంచకుడు చంద్రబాబు' అంటూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం వేదికగా మహానాడులో చంద్రబాబు అబద్ధాల ఆటంబాబును పేల్చాడని, వీటిని చూసిన ఆ పార్టీ నేతలే సిగ్గుతో తలవంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం ఆయన తిరుపతిలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన 650 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయక చెత్తబుట్టలో వేశారని, ఇప్పుడు కొత్త హామీలిచ్చి మళ్లీ ప్రజలను బురిడీ కొట్టించేందుకు సిద్ధమయ్యారని విమర్శలు గుప్పించారు.

నాలుగేళ్లు..నవరత్న పథకాలు

పథకం పేరు	లబ్ధిదారులు	ఖర్చు చేసిన మొత్తం
జగనన్న అమ్మఒడి	53,187	రూ. 8979.04 లక్షలు
జగనన్న విద్యాదీవెన	42,037	రూ.383.28 కోట్లు
జగనన్న వసతి దీవెన	40,440	రూ.162.96 కోట్లు
జగనన్న అమ్మఒడి	53,187	రూ.152.45 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	25,780	రూ.115.48 కోట్లు
పీఎంకిసాన్-వైఎస్సార్ రైతుభరోసా	2,23,092	రూ.390.090 కోట్లు
వైఎస్సార్ పెన్షన్‌కానుక	2,67,797	రూ.794.500 కోట్లు
నాడు-నేడు	3,855 పాఠశాలలు, కళాశాలలకు	రూ.1,111 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ రూరల్)	33,138 గ్రూపులకు	రూ.63.150 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ అర్బన్)	5542 గ్రూపులకు	రూ.8.61కోట్లు
వైఎస్సార్ చేయుత	1,00685 మందికి	రూ.218.78 కోట్లు
వైఎస్సార్ ఆసరా	3,10,327 మందికి	రూ.324.28 కోట్లు
జగనన్న విద్యాకానుక	1,69,087 మందికి	రూ.33.21 కోట్లు

పార్టీలు చూడం..అర్హతే ప్రామాణికం

జన్మభూమి కమిటీ సభ్యునికి రూ.1.22 లక్షల లబ్ధి



చిత్తూరు నగరం, వెంగనపల్లెకు చెందిన హేమాద్రినాయుడు టీడీపీ నాయకుడు. జన్మభూమి కమిటీ సభ్యుడు. గత మూడేళ్లుగా ఇతని కుటుంబం పలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందింది. రైతుభరోసా కింద రూ.44 వేలు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6 వేలు, జగనన్నతోడు (రుణం) కింద రూ.30 వేలు, జగనన్నతోడు పథకం వడ్డీ కింద రూ.360, అమ్మఒడి కింద రూ.42 వేలు ఇలా.. మొత్తం రూ.1,22,360 ప్రయోజనం పొందారు.

టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి తండ్రికి పింఛన్



పలమనేరు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన లోకేష్ తండ్రి సుబ్రమణ్యంకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరైంది. టీడీపీ హయాంలో రాని పింఛన్ ఇప్పుడు రావడంతో లబ్ధిదారు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఫిబ్రవరిలో మంజూరైన రూ.2,750 నగదును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ చేతులమీదుగా అందుకున్నారు. తన కుమారుడు మాజీ మంత్రి అమరనాథరెడ్డి ముఖ్య అనుచరుడని.. కానీ పింఛన్ మాత్రం రాలేదని అసహనం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరు చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

చంద్రబాబు అనుచరుడికి రూ.1.5 లక్ష లబ్ధి



భాకరాపేట మండలం, చిన్నగొట్టిగల్లుకు చెందిన టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడుకు ముఖ్యఅనుచరుడు. ఆయన కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.1.5 లక్షల లబ్ధి పొందారు. మోహన్‌రెడ్డి భార్య శోభారాణి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు. వీరి కుటుంబంలో గ్రాఫ్ ఇన్సూరెన్స్, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, వృద్ధాప్య పింఛను వంటి పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారు.

సొంతింటి కల నెరవేరింది

కుప్పం మండలం, పోర్లకుంటపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప టీడీపీ క్రియాశీలక కార్యకర్త. జరుగు పంచాయతీలో టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఇతను గత టీడీపీ పాలనలో కాలనీ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సొంతింటి కల నేరవేరింది. జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకుని సంతోషంగా జీవిస్తున్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రూ.15వేల చొప్పున పొందుతున్నారు. ఇంకా అమ్మఒడి కింద గోవిందప్ప భార్య మల్లికమ్మ బ్యాంక్ ఖాతాకు నగదు వస్తోంది. టీడీపీ కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు పథకాలు అందుతున్నాయని హర్షం వక్తం చేస్తున్నారు.

కర్మచారీలకు వైద్యపరీక్షలు తప్పనిసరి

చిత్తూరు కలెక్టరేట్ : కర్మచారీలకు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ చైర్మన్ వెంకటేష్ అన్నారు. సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో కర్మచారీల సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కర్మచారీ వర్కర్ల సమస్యలను నిర్భయంగా తెలుసుకోవడానికి జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటయినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో కర్మచారులగా పనిచేస్తున్న వారికి వేతనం, యూనిఫారం, సోపులు, గ్లౌజులు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, సెలవులు సదుపాయాలు కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లు తప్పకుండా ప్రతి మూడు నెలలకొకసారి హెల్త్ క్యాంపులను నిర్వహించాలని చెప్పారు. మహిళలు ఎక్కువ మంది పనిచేసే ప్రాంతాల్లో మహిళా అధికారులను ఏర్పాటుచేయాలని, ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. సఫాయి కర్మచారులు ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. కర్మచారులకు సమస్యలు ఉంటే ఎన్‌సీఎస్‌కే పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అరుణ పాల్గొన్నారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న వెంకటేష్

మళ్లీ మోసాల మేనిఫెస్టో



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం : తెలుగుదేశం పార్టీ మహానాడులో చంద్రబాబునాయుడు మళ్లీ మోసాల మేనిఫెస్టో ప్రవేశపెట్టారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆరోపించారు. సోమవారం మండలంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. బాబుకు మతిభ్రమించిందని, తప్పుడు హామీలతో అయినా అధికారంలోకి రావాలని అబద్ధాల మేనిఫెస్టో ప్రకటించారని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలకే దిక్కులేదని, ఇప్పుడు నెరవేరుస్తారని నమ్మకం ఏంటని ప్రశ్నించారు. ఊసరవెల్లిలా ఎన్ని రంగులు మార్చినా వెన్నుపోటు రంగు మారదని స్పష్టం చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎంతమంది పేదలను కోటీశ్వరులు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వస్తేనే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకువస్తారని మండిపడ్డారు. గతంలో ఇంటికో ఉద్యోగం, డ్వాక్రా, రైతు రుణమాఫీ, భూ పంపిణీ , ఇళ్లు కట్టిస్తానని చివరకు అన్ని హామీలను తుంగలో తొక్కారని వివరించారు. బాబు చేతిలో మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. మహానాడులో కనిపించిన అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పల్లె రఘునాథరెడ్డి తదితరులంతా ఎన్టీ రామారావుకి వెన్నుపోటు పొడిచిన వారేనని వెల్లడించారు. ఇప్పుడు ఏమాత్రం సిగ్గు పడకుండా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాపీ కొట్టిన పథకాలతో మేనిఫెస్టో రూపొందించడం అవమానకరమని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ



గుడిపాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బాబు వ్యాఖ్యలపై జనాగ్రహం

నిరుపేదలంటే చులకన.. దళితులంటే వివక్ష.. మాయమాటలకు కేరాఫ్.. నయవంచనకు నిలువెత్తు నిదర్శనం.. వెన్నుపోట్లకు నిజమైన పేటెంట్.. కుట్రలు, కుతంత్రాలకు పెట్టింది పేరు.. స్వార్థపూరిత రాజకీయాలకు చిరునామా చంద్రబాబునాయుడు!!! అని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు విమర్శించారు. పేదలకోసం ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లను సమాధులతో పోల్చడంపై వారు మండిపడ్డారు. సోమవారం జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు దిగారు. ఊరూరా బైక్ ర్యాలీలు నిర్వహించి చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎల్లో మీడియా మద్దతుతో పేదలను కించపరిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజలంటే చంద్రబాబు దృష్టిలో కేవలం ఓటర్లేనని ఆరోపించారు. టీడీపీ అధినేత మోసపుమాటలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజన్న రాజ్యం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జనం సుభిక్షంగా ఉన్నారని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



బంగారుపాళ్యంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ర్యాలీ



బైక్ ర్యాలీలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



చౌడేపల్లెలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



కుప్పంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పుంగనూరు: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ

8 మంది ఎర్రదొంగల అరెస్ట్

బంగారుపాళెం : మండలంలోని మిట్టపల్లె టోల్‌ప్లాజా వద్ద ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న 8మంది స్మగ్లర్లను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సుధాకర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. ముందస్తు సమాచారంతో సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. చిత్తూరు వైపు నుంచి వచ్చిన రెండు కార్లను తనిఖీ చేయగా 16 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయి. దుంగలు, కార్ల విలువ సుమారు రూ.40లక్షలు ఉంటుంది. కర్ణాటకలోని కోలార్ జిల్లా బేతమంగళానికి చెందిన అబ్దుల్‌రహమాన్(26), తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లా కుటత్తూర్‌కు చెందిన మహేంద్ర(35), తిరుపత్తూర్ జిల్లా తగరకుప్పానికి చెందిన కాళియప్పన్ (42), మహదేవన్ (36), శివశంకర్(30), రవి(36), మిట్టూరుకు చెందిన శివన్(45), చిన్నతంబి(62)ని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు ఇమ్రాన్‌తోపాటు మరో పదిమంది పరారయ్యారు.

అంతర్ జిల్లాల నేరస్తుడు అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ కేశప్ప, టూటౌన్ సీఐ మురళీకృష్ణ



స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు

- రూ.9 లక్షల నగలు స్వాధీనం
- తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు
- చిత్తూరు, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో చోరీలు

మదనపల్లె(అన్నమయ్య జిల్లా) : తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతూ, నగదు, నగలు అపహరిస్తున్న అంతర్ జిల్లాల దొంగ కావడి సోమశేఖర్ (26)ను మదనపల్లె టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.9 లక్షల విలువైన 156.7 గ్రాముల బంగారు, వెండి నగలు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కేశప్ప వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఇటీవల మదనపల్లె డివిజన్‌లో పలు చోరీ కేసులు నమోదు కావడంతో టూటౌన్ సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. అందులో భాగంగా ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి పట్టణంలోని చౌడేశ్వరీదేవి సర్కిల్ వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. మదనపల్లె పట్టణం చీకిలుగుట్ట గౌతమీనగర్‌కు చెందిన కావడి సోమశేఖర్‌గా గుర్తించి విచారించగా నిందితుడు అన్నమయ్య, చిత్తూరు, సత్యసాయి జిల్లాల్లో 2014 నుంచి ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. అతని వద్ద నుంచి 77.5 గ్రాముల బంగారు నగలు, 245 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా విచారణలో భాగంగా మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన సాయికిరణ్, అతని భార్య శేషాబాయి, ఆమె చెల్లెలు దేవదానమ్మలతో కలిసి చోరీ సొత్తును వారి పేరుతో పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన మూడు రసీదులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి ఆధారంగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ నుంచి మరో 79.2 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు సాయికిరణ్, శేషాబాయి, దేవదానమ్మలతో కలిసి ఫైనాన్స్ కంపెనీలో నగలు తాకట్టు పెట్టిన అనంతరం వచ్చిన సొమ్మును వాటాలుగా పంచుకునే వారని తెలిపారు. చోరీ సొత్తును పంచుకున్న సాయికిరణ్, శేషాబాయి, దేవదానమ్మలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సాయికిరణ్ ఇప్పటికే సారా కేసులో అరెస్టయి జైలులో ఉన్నాడని, పిటీ వారెంట్ ద్వారా అతన్ని విచారణకు తీసుకుంటామన్నారు. మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. నిందితుడిపై పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెండు, తాలూకా పోలీస్‌స్టేసన్‌లో రెండు, పీలేరు, వాల్మీకిపురం, కలికిరి, సత్యసాయిజిల్లా కదిరి, చిత్తూరు జిల్లా కల్లూరు తదితర పోలీస్‌స్టేషన్లలో 15 చోరీ కేసులు నమోదైనట్లు తెలిపారు. పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. నిందితునిపై నాన్‌బెయిలబుల్‌వారెంట్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలియజేశారు. నిందితుడు తెలివిగా చోరీ చేయాల్సిన ఇళ్లను ముందుగానే ఎంపిక చేసుకుని రెక్కీ నిర్వహించేవాడని, ఆయా ప్రాంతాల్లో పోలీసుల కదలికలపై నిఘా ఉంచేవాడని తెలిపారు. ప్రస్తుతం ఏడు కేసుల్లో నిందితునిగా పేర్కొంటూ సోమశేఖర్‌ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకువెళ్లేటప్పుడు ఎల్‌హెచ్ఎంయస్‌ను సద్వినియోగం చేసుకుని పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విలువైన వస్తువులు, నగదు లాకర్లలో భద్రపరచుకోవాలని తెలిపారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ లోకేష్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు, మునిరత్నం, రెడ్డిప్రసాద్, భద్రనాయక్, రెడ్డిశేఖర్‌లను పోలీస్ రివార్డుకు సిఫారసు చేస్తున్నట్లు వివరించారు.

సెల్‌ఫోన్ చోరీ

గుడిపాల: చేతిలో సెల్‌ఫోన్ పెట్టుకొని చూస్తుండగానే చోరీకి గురైన ఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి చీలాపల్లె క్రాస్‌లో ఆదివారం రాత్రి 190 రామాపురం దళితవాడకు చెందిన వరదరాజులు స్థానిక బస్‌స్టాప్ వద్ద సెల్‌ఫోన్‌ను చేతిలో పెట్టుకొని చూస్తున్నాడు. అదేసమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వచ్చి సెల్‌ఫోన్ లాక్కొని చిత్తూరు వైపు వెళ్లిపోయారు. గుడిపాల పోలీసులు సీసీ కెమెరా పుటేజీలో చెక్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.



చిత్తూరు బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.62,350
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,600

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.74,000
రిటైల్ వెండి గ్రాము	రూ.76

సచివాలయాల తనిఖీ తప్పనిసరి



సమీక్షలో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

- సమీక్షలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : గ్రామ, వార్డు సచివాలయాలను ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్, ఇతర అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో జేసీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు కేటాయించిన గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి ప్రజలకందుతున్న సేవలను పరిశీలించాలన్నారు. జగనన్నకు చెబుదాంలో నమోదయ్యే ఫిర్యాదుల సమస్యలను నిర్ణీత సమయంలోపు కచ్చితంగా పరిష్కరించాలని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలను పోటీతత్వంతో పూర్తిచేసి పురోగతి సాధించాలన్నారు. స్పందనలో నమోదయ్యే అర్జీలను బాధ్యతగా పరిష్కరించాలని చెప్పారు. రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. శ్మశాన వాటికలకు సంబంధించి గుర్తించిన భూమిలో ఈనెల 31 లోపు హద్దులు గుర్తించాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు లేని భూమిని గుర్తించి ఫొటోలతో సహా మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు చూపించాలన్నారు. నాడు–నేడు రెండో విడత పనులను వేగవంతంగా పూర్తిచేయాలని చెప్పారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో డీఆర్వో రాజశేఖర్, జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, డీఆర్డీఏ ఏపీడీ , రవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై ఇంద్రవరదుని విహారం

యాదమరి: స్థానిక త్రివేణి సంగమంలో వెలసిన ఇంద్రవరదుని ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు అశ్వవాహనంపై సోమవారం విహరించారు. ముందుగా ఉదయం దేవదేవేరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారు వెణ్ణాతాయ్ కణ్ణన్ తిరుక్కోళంలో స్వామివారి భిక్షాటన చేశారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై పుర వీధులలో ఊరేగారు. ఈ సందర్భంగా శాస్త్ర ప్రకారం ఇంద్రవరదుని వస్తువులు, కానుకలను చోరులు అపహరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు స్వామివారిని క్షమాపణ వేడుకుని తిరిగి అప్పగించే ఘట్టాన్ని వేడుకగా జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తీర్థవారి, ధ్వజారోహణం నిర్వహించనున్నారు.



భిక్షాటనలో స్వామివారు



వెండి కిరీటాలతో దాతలు

వెండి కిరీటాల వితరణ

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఇంద్రవరదునికి వెండికిరీటాలను వితరణగా అందించారు. యాదమనిలోని గంగా, భూదేవి నర్సరీ యజమాని మనోహర్ యాదవ్ సోమవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి సుమారు రూ.4లక్షల విలువైన వెండికిరీటాలను అందజేశారు.

వరసిద్ధుని సేవలో ఈఓ త్రినాథ్

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని సోమవారం ద్వారకాతిరుమల, సింహాచలం ఆలయాల ఈఓ త్రినాథ్‌రావు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.



త్రినాథ్‌రావుకు జ్ఞాపిక అందిస్తున్న ఏఈఓ రవీంద్రబాబు

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

చిత్తూరు అర్బన్ : బంగారుపాళ్యం మండలం టేకుమంద వద్ద సోమవారం కర్ణాటక మద్యం తరలిస్తున్న రుద్రయ్య (52) అనే వ్యక్తిని ఎస్ఈబీ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రుద్రయ్య మద్యం తరలిస్తూ పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 47 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. దాడిలో ఎస్ఐ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్ఈబీ పోలీసులు

గాలివానకు రూ.25లక్షల నష్టం

చిత్తూరు కార్పొరేషన్: డివిజన్ పరిధిలో ఆదివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు సుమారు రూ.25లక్షల నష్టం వాటిలినట్లు ట్రాన్స్‌కో ఈఈలు పద్మనాభపిళ్లై, హరి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మొత్తం 156 విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 3.25 కిలోమీటర్ల కండక్టర్, 3.34 కిలోమీటర్ల కేబుల్, 52 ట్రాన్స్‌ఫార్మర్లు, 68 ఇన్సులేటర్లు(11కేవీ), 39 డిస్క్‌లు (11కేవీ) దెబ్బతిన్నట్లు వివరించారు.



పొలంలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

బాధ్యతగా ‘స్పందన’ వినతుల పరిష్కారం



వినతులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలవాసులు వివిధ సమస్యలపై వినతులు అందించారు. జేసీతోపాటు డీఆర్ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. స్పందనకు మొత్తం 253 వినతులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు.



సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

పోలీస్ కార్యాలయంలో..

చిత్తూరు అర్బన్:స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రిశాంత్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 22 వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

అభ్యంతరాలుంటే తెలపండి

చిత్తూరు కలెక్టరేట్ : బదిలీలకు దరఖాస్తు చేసుకున్న టీచర్ల సీనియారిటీ జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలని డీఈవో విజయేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎస్ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన జాబితాలను ఆయా టీచర్లు క్షుణ్ణంగా పరిశీలించుకున్న తర్వాత ఎంఈవో, డీవైఈవోల పరిశీలన తర్వాత ఈనెల 30 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని చెప్పారు. ఎవరైనా అవతవకలకు పాల్పడితే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో హెచ్చరించారు.

సంక్షేమ పాలనకు సలామ్



ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కిక్కిరిసిన కుప్పం
- భారీగా బైక్ ర్యాలీ

కుప్పం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మంగళవారంతో నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం కుప్పంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్ పిలుపు మేరకు పెద్దసంఖ్యలో యువకులు, నాయకులు తరలివచ్చారు. చెరువుకట్ట, నేతాజీరోడ్డు, ప్యాలెస్‌రోడ్డు, రైల్వేస్టేషన్, బైపాస్, ఫ్లైఓవర్, కొత్తరోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ సాగింది. అనంతరం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో కుప్పం కైవసం చేసుకోవడం ఖాయంగా ఉందన్నారు. సంక్షేమ పాలనకు జనం సలామ్ చేస్తున్నారన్నారు. చంద్రబాబు 35 ఏళ్లుగా మాటలు, పచ్చ పత్రికల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక బాబు బండారం బయటపడిందని తెలిపారు. దశాబ్దాలుగా గెలిపిస్తున్నా చంద్రబాబు ఎప్పుడూ కుప్పం అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రతిపక్షనేత నియోజకవర్గమైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో వందలాది కోట్లరూపాయలను కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డిని కుప్పం కోసం ఏమడిగినా వెంటనే మంజూరు చేస్తున్నారని తెలిపారు.